అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 162. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ ఆదివారం.09.03.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ పరీక్షా ఫలితాలు నిలిపేయాలి

హైదరాబాద్ అమృత్ తెలంగాణ:ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ పరీక్షా ఫలితాలు నిలిపేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఆయన బహిరంగ లేఖ రాశారు. ఎస్సీ వర్గీకరణ చేసేఅధికారం రాష్ట్రాలకే ఉందనీ, ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును అదే రోజు నిండు శాసనసభలో తమరు స్వాగతించటం ఆహ్వానించదగిందేనని పేర్కొన్నారు. దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటన చేయడంతో పాటుగా, గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో కూడా వర్గీకరణను వర్తింపజేసి ఉద్యోగ నియామకాలు చేస్తామని స్పష్టమైన ప్రకటన అసెంబ్లీలో చేశారని గుర్తు చేశారు. ఈ నెల 12 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ కోసం చట్టం చేస్తామని చెప్పి, మరో వైపు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్ష ఫలితాలు వెల్లడిస్తామని టీజీపీఎస్సీ నుంచి పత్రికల్లో ప్రకటనలు చేయించటంతో మా జాతి ప్రజలు మరోసారి మోసానికి గురవుతున్నారని భావిస్తున్నట్టు తెలిపారు.

## ‘ఆమె’కు మద్దతుగా ఉందాం

న్యూఢిల్లీ : అమృత్ తెలంగాణ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు దేశంలోని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు సాధించిన విజయాలు, ఘనతలు, సమాజంలో వారి భాగస్వామ్యాన్ని వివరించారు.

లింగ సమానత్వ ప్రపంచాన్ని తయారు చేద్దాం : ద్రౌపది ముర్ము

లింగ సమానత్వం, సాధికారత కోసం సమిష్టి ప్రయత్నాలకు రాష్ట్రపతి పిలుపునిచ్చారు. ”అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. మహిళలు సాధించిన విజయాలను మనం సెలబ్రేట్ చేసుకుంటాం. మహిళా హక్కులు, సమానత్వం, సాధికారత లక్ష్యాన్ని బలోపేతం చేయటానికి సమిష్టి ప్రయత్నాలు చేయాలని కూడా మనం నిర్ణయించుకుందాం. మన సోదరీమణులు, కుమార్తెలు సరిహద్దులను చెరిపేసి సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకెళ్తు ఉన్నత స్థానాలను అధిగమిస్తున్నారు.

# మహిళా సంఘాలకు మండల కేంద్రాల్లో రైస్ మిల్లులు, గోడౌన్లు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ‘నా నమ్మకం, విశ్వాసం మహిళలే. వారికి అండగా ఉంటాం. వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసి ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యం. ఆ నమ్మకంతోనే రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తానని చెబుతున్నా’ అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చెప్పారు. ఐకేపీ కేంద్రాల నుంచి సేకరించిన ధాన్యాన్ని కొందరు రైస్‌మిల్లర్లు పందికొక్కుల్లా మెక్కుతున్నారనీ, రాష్ట్ర ప్రభుత్వానికి సకాలంలో ఇవ్వడం లేదని విమర్శించారు. ఆ బాధ నుంచి విముక్తి పొందేందుకు ప్రతి మండల కేంద్రంలోనూ ఓ రైస్‌మిల్లును, గోడౌన్‌లను మహిళా సంఘాలతో కట్టించి నిర్వహణ బాధ్యతను అప్పగిస్తామని ప్రకటించారు. మహిళా సంఘాలు మిల్లింగ్ చేసి ఆ బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. పాఠశాలలు, కాలేజీలు, హాస్టళ్లకు చేసే ఆహార సరఫరాను కూడా మహిళా సంఘాలకే అప్పగించనున్నట్టు ప్రకటించారు. అందుకోసం విధి, విధానాలు రూపొందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఇందిరా మహిళాశక్తి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు చెందిన 150 ఆర్టీసీ అద్దె బస్సులకు మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పూజ చేశారు. అనంతరం బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సభా ప్రాంగణంలో మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన సోలార్, ఫుడ్, కుట్టుమిషన్ స్టాళ్లను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి, తదితరులతో కలిసి సీఎం పరిశీలించారు. సభ్యులను ఆయా స్టాళ్ల గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. మహిళా సంఘాలకు కేటాయించిన సోలార్ ప్లాంట్లను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. అనంతరం సభలో స్వయం సహాయక సంఘాలకు రూ.22,794.22 కోట్ల ఇందిరా శక్తి చెక్కును ఆవిష్కరించారు. బీమా, ప్రమాద బీమాకు సంబంధించి రూ.44.80 కోట్ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పదేండ్ల పాటు మహిళలకు పట్టిన చంద్రగహణం వీడిందన్నారు. డ్వాక్రా గురించి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కసారి కూడా ఆలోచించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 15 నెలల్లో తమ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజాపాలన తెచ్చిన మార్పు స్పష్టంగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలు స్వేచ్ఛ, ఆత్మగౌరవాన్ని అనుభవిస్తున్నారనీ, తమ గళం వినిపిస్తున్నారని చెప్పారు. గతంలో వివక్షను ఎదుర్కొన్న మహిళ నేడు తలెత్తుకుని రాజధానిలో నిలబడిందన్నారు.

ఇందిరమ్మ రాజ్యం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ, రెసిడెన్షియల్ స్కూళ్ల విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పని వారికి అప్పగించినట్టు తెలిపారు. ఇప్పటి వరకు 1.30 కోట్ల యూనిఫాంలను మహిళా సంఘాలు అందించాయని తెలిపారు. గతంలో రూ.25గా ఉన్న కుట్టుకూలిని రూ.75కు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో ఈ పనిని కార్పొరేట్లకు, మంత్రుల అనుయాయులకు అప్పగించారని విమర్శించారు. మహిళలు సమావేశాలు నిర్వహించుకునేందుకు ఒక్కో జిల్లా కేంద్రంలో రూ.25 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. గతంలో సోలార్ విద్యుత్ అంటే అదానీ, అంబానీ లాంటి పారిశ్రామికవేత్తలే గుర్తుకువచ్చే వారనీ, ఇందిరమ్మ రాజ్యంలో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసేలా మహిళా సంఘాలతో ఎంఓయూ చేసినట్టు తెలిపారు. వారు ప్రభుత్వానికి విద్యుత్ సరఫరా చేస్తారన్నారు. రవాణాశాఖలో పెట్టుబడిదారులు బస్సులను అద్దెకిచ్చి యజమానులుగా లాభాలు పొందేవారనీ, తాము తీసుకున్న నిర్ణయంతో వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలే యజమానులు కాబోతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు సముచిత స్థానం కల్పించినట్టు తెలిపారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తీసుకొస్తే, వారు చట్టసభల్లో వెళ్లేందుకు సోనియాగాంధీ మార్గం సుగమం చేశారని తెలిపారు. ప్రతిభాపాటిల్, మీరాకుమార్ తదితర మహిళా నాయకత్వాన్ని కాంగ్రెస్ ప్రోత్సహించిందన్నారు. రాబోయే రోజుల్లో మహిళా నాయకులు ముందుకు రావాలనీ, వారిని ఎమ్మెల్యేలు, ఎంపీలుగా గెలిపించుకునే బాధ్యత తనదేనని సీఎం భరోసానిచ్చారు. మహిళా సంఘాల ఉత్పత్తుల కోసం హైదరాబాద్ మాదాపూర్‌లో ఏర్పాటు చేసిన బజార్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. అవసరమైతే ఆ వస్తువులకు పన్నుల్ని మినహాయిస్తామనీ, కార్పొరేట్ సంస్థలతో పోటీ పడాలని ప్రోత్సహించారు. రాష్ట్రంలోని మహిళా సంఘాల్లో 65 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారనీ, ఆ సంఖ్యను కోటి మందికి పెంచేందుకు సంఘాల్లో చేరేందుకు ఉన్న 18 ఏండ్ల వయస్సును 15 ఏండ్లకు తగ్గించామని వివరించారు. సంఘంలో సభ్యురాలిగా కొనసాగేందుకు ప్రస్తుతమున్న 60 ఏండ్ల పరిమితిని 65 ఏండ్లకు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు వీలుగా కోటి మందిని మహిళా సంఘాల్లో చేర్చాలని సూచించారు.

అభివృద్ధిలో భాగస్వాములు కండి బీఆర్ఎస్ నేతలకు సీఎం సూచన

రాష్ట్ర, మహిళల అభివృద్ధిలో బీఆర్ఎస్ నాయకులు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం, రోడ్డు ప్రమాదం, ఇలా ఎక్కడ ప్రమాదం జరిగినా తనను తిడుతూ బీఆర్ఎస్ నాయకులు పైశాచికానందం పొందుతున్నారని విమర్శించారు. పదేండ్ల పాలనానుభవంతో ప్రభుత్వానికి సూచనలు చేయాలే తప్ప పైశాచికానందం పొందడం సరికాదని హితవు పలికారు. అలా పైశాచికానందం పొందిన వారెవరూ బాగుపడ్డట్టు చరిత్రలో లేదని గుర్తుచేశారు. ఏడ్వడం ఆపి కులగణనలో, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

పదేండ్లలో పదివేల కోట్ల రూపాయల వడ్డీ రుణాలిచ్చారా హరీశ్‌రావు? : డిప్యూటీ సీఎం భట్టి

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళా సంఘాలకు ఈ ఏడాది ఇప్పటికే రూ.21 వేల కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో మహిళలను ఆర్థికంగా నిలబెట్టే ఆలోచన చేయలేదని విమర్శించారు. అలాంటి ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా చేసిన హరీశ్‌రావు అవాకులు, చెవాకులు పేలుతున్నారని ఎద్దేవా చేశారు. పదేండ్లలో రూ.10 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చారా? అని ఆయన్ను ప్రశ్నించారు. ప్రజలు ఆర్థికంగా బలపడితే వారికి గులాంగిరీ చేసే వారు ఉండరనే కక్షతోనే దొరలు అవాకులు, చెవాకులు పేలుతున్నారని విమర్శించారు. హరీశ్ రావులాగా తమకు గాలికబుర్లు చెప్పడం రాదన్నారు. మహిళా విశ్వవిద్యాలయానికి రూ.500 కోట్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ప్రతి నియోజకవర్గంలో మొదటి దశలో 3,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్టు వివరించారు. రెండో విడతలో మరో 3,500 చొప్పున ఇండ్లు కడుతామని నొక్కి చెప్పారు. అన్ని వర్గాల కోసం పని చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ నేతల మాటలు వింటే వందేండ్లు వెనక్కి : మంత్రి సీతక్క

మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ ..రాష్ట్రంలో మహిళలు అభద్రతా భావం నుంచి ఆర్థికంగా నిలదొక్కుకునే స్థాయికి ఎదిగారని చెప్పారు. సమానపనికి సమాన వేతనం, ఓటు హక్కు కోసం పోరాడిన రోజు ఇది అని గుర్తుచేశారు. ప్రతి మహిళ దీవెన కూడా రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమన్నారు. మహిళా సంఘాల కోసం 20 రకాల వ్యాపారాలు అందుబాటులోకి తెచ్చినట్టు తెలిపారు. 600 ఆర్టీసీ బస్సులకు మహిళా సంఘాల సభ్యులను ఓనర్లుగా చేశామన్నారు. ఇప్పటిదాకా రూ.115 కోట్లను మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం వెచ్చించామన్నారు. పెట్రోల్ బంకులు, 1,000 సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఎంఓయూ, 2.25 లక్షల చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, ప్రమాద బీమా రూ.10 లక్షలు, లోన్ బీమా రూ.2 లక్షలు తదితర అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఎంపీలు మల్లు రవి, అనిల్‌కుమార్ యాదవ్, కడియం కావ్య, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, కేకే, విప్ ఆది శ్రీనివాస్, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి, కార్పొరేషన్ల చైర్మెన్లు శారద, అలేఖ్య,పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ ఉద్దేశం సమానత్వమే




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మహిళా దినోత్సవం ఉద్దేశం సమానత్వమేననీ, ప్రతి కుటుంబంలోనూ మహిళకు సమాన అవకాశాలు కల్పించాలని మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) పిలుపునిచ్చారు. ఆడబిడ్డలను పుట్టనిద్దాం.. చదవనిద్దాం..ఎదగనిద్దాం..గౌరవిద్దాం..అనే మాటల్ని ప్రతి కుటుంబంలోనూ తూచా తప్పకుండా ఆచరించాలని విజ్ఞప్తి చేశారు. మహిళల భద్రతలో తెలంగాణ పోలీసుల పాత్ర కీలకమని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పీపుల్స్ ప్లాజా వద్ద రన్ ఫర్ యాక్షన్-2025ను జెండా ఊపి ప్రారంభించారు. 5కే, 2కే రన్నింగ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంత్రి సీతక్క బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సమాన పనికి సమాన వేతనం కోసమే మహిళల సమీకరణ జరిగిందనీ, అందులో నుంచే మహిళా దినోత్సవం పుట్టుకొచ్చిందని చెప్పారు. ఉపాధి, చదువు, వైద్యం, ఇతర అవసరాల రీత్యా దేశవిదేశాల నుంచి తెలంగాణకు పెద్ద ఎత్తున వస్తున్నారనీ, వారికి రక్షణ కల్పించడంలో పోలీసుల పాత్ర కీలకమని చెప్పారు. మాదక ద్రవ్యాల నుంచి ఈ సమాజాన్ని చైతన్యపర్చాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ..సీతక్క ఉమెన్ ఆఫ్ స్ట్రగుల్ అని చెప్పారు. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసు స్టేషన్లలో మహిళా ఎస్‌హెచ్‌ఓలను నియమించామన్నారు. కమిషనరేట్ పరిధిలో 30 శాతం సిబ్బంది మహిళలే ఉన్నారని తెలిపారు. తమ కమిషనరేట్ పరిధిలో 20 మంది డీసీపీల్లో 8 మంది మహిళా డీసీపీలు ఉన్నారన్నారు. ఇవన్నీ మహిళా ప్రోగ్రెస్‌కు నిదర్శనమని తెలిపారు.

# పోసాని కృష్ణమురళికి బిగ్ షాక్..



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: నటుడు పోసాని కృష్ణమురళికి విజయవాడ కోర్టు ఈ నెల 20 వరకు రిమాండ్ విధించింది. పీటీ వారెంట్ పై పోసానిని కర్నూలు జిల్లా జైలు నుంచి విజయవాడ తీసుకువచ్చిన భవానీపురం పోలీసులు నేడు ఛీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి పోసానికి రిమాండ్ విధించారు. జనసేన నేత శంకర్ ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీస్ స్టేషన్ లో పోసానిపై కేసు నమోదైంది. ఇవాళ కోర్టులో హాజరుపరిచిన సందర్భంగా, పోసాని న్యాయమూర్తి ఎదుట తన గోడు వెళ్లబోసుకున్నారు. తనపై అక్రమంగా కేసులు పెట్టారని తెలిపారు. ఇంచుమించు ఒకే అంశంపై కేసులు పెట్టి అన్ని ప్రాంతాలు తిప్పుతున్నారని పేర్కొన్నారు. తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని న్యాయమూర్తికి వివరించారు. కాగా, రిమాండ్ విధించిన నేపథ్యంలో, పోసానిని మళ్లీ కర్నూలు జిల్లా జైలుకు తరలించనున్నారు.

# తెలంగాణ ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలి: ఎంపీల సమావేశంలో భట్టి



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి మన సమస్యలను వివరించాలని ఆయన అన్నారు. ఉన్నత భావాలతో ఎంపీలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కేంద్రం నుండి రావాల్సిన నిధుల కోసం పోరాడాల్సి ఉందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన తెలంగాణ ఎంపీల సమావేశం జరుగుతోంది. ఈ సమావేశానికి మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా హాజరయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరయ్యారు. కేంద్రం వద్ద పెండింగులో ఉన్న బిల్లులపై ఈ సమావేశంలో చర్చించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌ని భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆయా నియోజకవర్గాల్లో ఇప్పటికే ఖరారైన కార్యక్రమాలు ఉండటంతో తాము రాలేమని కిషన్ రెడ్డి లేఖ ద్వారా సమాచారం ఇచ్చారు. మల్లు భట్టి విక్రమార్క ఎంపీలందరికీ నిన్ననే ఆహ్వానం పంపించారు.

# కరీంనగర్ నుండి తిరుపతికి రైలు ప్రతి రోజు నడపండి.. కేంద్ర మంత్రికి పొన్నం లేఖ



హైదరాబాద్: అమృత్ తెలంగాణ:తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వెళ్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ నుంచి రోజూ తిరుపతికి రైలు నడిపేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. ఈ మేరకు కేంద్ర మంత్రికి ఆయన లేఖ రాశారు. “ప్రస్తుతం కరీంనగర్ నుంచి వారానికి రెండు సార్లు (గురువారం, ఆదివారం) మాత్రమే తిరుపతికి రైలు వెళ్తోంది. అదే రైలు తిరుపతి నుంచి కరీంనగర్‌కు బుధ, శనివారాల్లో తిరిగి బయలుదేరుతుంది. యూపీఏ హయాంలో నేను ఎంపీగా ఉన్నప్పుడు ఈ రైలును తెలంగాణ ప్రజలు తిరుపతి వెళ్లడానికి వీలుగా, సులభతరంగా ఉండేలా అందుబాటులోకి తీసుకొచ్చాం. ఉత్తర తెలంగాణ ప్రాంతాల నుంచి ప్రస్తుతం తిరుమలకు వెళ్లే భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ రైలు ప్రతిరోజూ నడిచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రం ప్రభుత్వాన్ని గత పదేళ్లుగా కోరుతున్నాను. ప్రయాణికుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని నిత్యం కరీంనగర్ నుంచి తిరుపతికి రైలు నడిచేలా చర్యలు తీసుకోండి” అని లేఖలో పేర్కొన్నారు.

## గణితం, తెలుగు తప్ప మిగిలిన పాఠ్యపుస్తకాల ముద్రణకు అనుమతి

హైదరాబాద్: అమృత్ తెలంగాణ:ఒకటి నుంచి పదో తరగతి వరకు గణితం సబ్జెక్టులో కృత్రిమ మేధ పాఠం.. తెలుగులో రాష్ట్ర గీతం, తెలంగాణ తల్లి విగ్రహం చిత్రం చేరుస్తున్న నేపథ్యంలో ఆ రెండు తప్ప మిగిలిన పాఠ్యపుస్తకాలను ముద్రించుకోవడానికి విద్యాశాఖ ఆయా ముద్రణాదారులకు అనుమతినిచ్చింది. ఫలితంగా ప్రింటర్లు శుక్రవారం ముద్రణను ప్రారంభించారు. ఏఐ పాఠాలు రూపొందించాల్సి ఉన్నందున గణితం పుస్తకాల ముద్రణ ప్రారంభానికి మరికొన్ని రోజులు సమయం పట్టొచ్చు. ఇక తెలుగు పాఠ్యపుస్తకంలో ఈసారి కొత్తగా జయజయహే తెలంగాణ రాష్ట్ర గీతంతోపాటు తెలంగాణ తల్లి చిత్రాన్ని ముద్రించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ముందుగా ముద్రించాలని చెప్పిన ఎస్‌సీఈఆర్‌టీ అధికారులు మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉందని చెప్పడంతో తెలుగు పుస్తకాల ముద్రణ కూడా ప్రారంభం కాలేదు. మరోవైపు ఏఐ పాఠ్యాంశాల రూపకల్పన నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ ఆర్‌జేడీలు విజయలక్ష్మి, సత్యనారాయణరెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ డీఈఓలు సుశీందర్‌రావు, విజయకుమారి, రోహిణి, ఎస్‌సీఈఆర్‌టీ సభ్యులు శుక్రవారం మెయినాబాద్‌లోని సాంఘిక సంక్షేమ గురుకులాలను సందర్శించారు.

# మతం మారిస్తే మరణశిక్ష.. సీఎం సంచలన నిర్ణయం

హైదరాబాద్:అమృత్ తెలంగాణ: మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ సంచలన ప్రకటన చేశారు. మైనర్లపై అత్యాచారానికి శిక్ష విధించినట్లే, బాలికల మత మార్పిడికి మరణశిక్ష విధించే నిబంధనను తీసుకురానున్నట్లు తెలిపారు. దాని వల్ల మత మార్పిడులు తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఓ కార్యక్రమంలో సీఎం మోహన్ యాదవ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# బైంసా నుండి కత్తిగాం మీదుగా కామోల్ వరకు తార్ రోడ్డు వేయాలని ఆమరణ నిరాహార దీక్ష






నిర్మల్ జిల్ల బైంసా మార్చ్ 8 అమృత్ తెలంగాణ బైంసా కు కూత వేటు దూరంలో ఉన్న కత్తిగామ్,కామోల్ వరకు తార్ రోడ్డు వేయాలని కత్తిగామ్ మాజీ సర్పంచ్ డాక్టర్ దేగ్లూర్ రాజు ఈ రోజు కత్తిగామ్ చౌరస్తా వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఇప్పటి వరకు మూడు పర్యాయములు టెండర్లు వేసినప్పటికీ కార్యరూపం దాల్చడం లేదని, కత్తిగామ్, కామోల్ మీదుగా తార్ రోడ్డు వేసినట్లయితే నిజామాబాద్ జిల్లా నందిపేట్ వరకు సుదీర్ఘా ప్రయాణం చేయాల్సిన అవసరం లేదని, ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం వెంటనే స్పందించి తార్ రోడ్డు వేయాలని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ తెలియజేస్తూ,డాక్టర్ దెగ్లూర్ రాజు చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతు ఇవ్వడం జరిగింది. జనసేన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు సుంకేట మహేష్ మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం తారు రోడ్డు వేసి ప్రజల ప్రయాణ సౌకర్యార్థం కోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోతీ సంఘం జిల్లా అధ్యక్షులు గంగా సముద్రం సాయినాథ్, రజక సంఘం బైంసా టౌన్ అధ్యక్షుడు సుంకేటా శ్రీనివాస్ గ్రామస్తులు పాపన్న,మారుతి పటేల్, అడెల్లు,లక్ష్మణ్ పటేల్,ఉప్పొళ్ల పండరి,విట్టల్, గంగాధర్ పటేల్, మాధవ్ పటేల్, ఘాజి బాయ్, వర్గంటి లక్ష్మణ్, గంగుబాయి, మున్నిబాయి, మస్త్రావు, పలువురు గ్రామస్తులు మద్దతు ఇవ్వడం జరిగింది.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రామారావు పటేల్



బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చ్ 8 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని మండలంలోని సూర్యంతండా గ్రామంలో శివాజీ, భార్య జాలిబాయి మరియు శంకర్ ఇటీవలే అనారోగ్యానికి గురై మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రామారావు పటేల్ బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో ,. మాజీ సర్పంచ్ చెన్న మహేష్ కాంట్రాక్టర్ వినోద్ రెడ్డి, రాజేష్ బాబు, వెంగళరావు, తదితరులు పాల్గొన్నారు

# సెంట్ థామస్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ మహోత్సవం.....

## వార్షికోత్సవ వేడుకల్ని జ్యోతి వెలిగించి ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్....




వార్షికోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ ఫైజాన్ హైమద్



వార్షికోత్సవ వేడుకల్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,




ఆటపాటలతో అలరించిన సెంట్ థామస్ విద్యార్థులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చ్ 8 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని రాంపూర్, సెంట్ థామస్ పాఠశాల వార్షికోత్సవంలో అడిషనల్ కలెక్టర్ ఫైజన్ అహ్మద్ పాల్గొని విద్యార్థులకు సందేశాన్ని అందించారు చదువు ఉంటేనే మంచి లైఫ్ ఉంటుందని దేశానికి పేద ప్రజలకు మంచి సేవ చేసే అవకాశం కలుగుతుందని ఉన్నతమైన చదువులు చదివి తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలు నిలిపిన రోజే సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు వస్తాయని చదువు కన్నా గొప్పది ఇంకా ఏమీ లేదని చదవడమే పరమ వదిగా పెట్టుకొని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై సాయి కిరణ్, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, ఫాదర్స్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మహిళా దినోత్సవం సందర్భంగా పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆదివాసి అస్తిత్వ పోరు గర్జన సభ పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటు ఇంచార్జి ఆత్రం సుగుణక్క తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. పెద్ద ఎత్తున ఆదివాసీ మహిళలు హాజరైన ఈ సభలో ముందుగా రాణి దుర్గావతి, సావిత్రి బాయి పూలే, చాకలి ఐలమ్మ, రమాబాయి అంబేద్కర్, గౌరి లంకేశ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురోగమించాలని కోరుకుంటూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. మనందరి జీవితంలో ఓ అమ్మగా, అక్కగా, చెల్లిగా, భార్యగా, కూతురిగా గృహిణిగానే కాకుండా వ్యవసాయం మొదలుకొని దేశ సరిహద్దుల్లో రక్షణ వరకు, అంతరిక్ష ప్రయోగాలలో విజయాలను సాధించే వరకు మహిళలు పోషిస్తున్న పాత్ర గణనీయమైనదని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సాధికారితకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహిస్తూ మహిళ సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అటు ఆదివాసీ మహిళల హక్కుల పరిరక్షణ, ఆర్థిక సాధికారత, విద్యా అవకాశాలు, స్వయం ఉపాధి వంటి వాటికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మహిళల సంరక్షణకు మహిళా పోలీస్‌స్టేషన్ లు , షీటీమ్స్, సఖి కేంద్రం వంటి ఎన్నో సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేశ్, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్ ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక , ఆదివాసి మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఉయికా ఇందిర, డివిజన్ అధ్యక్షురాలు సోయం లలిత బాయి, ఉపాధ్యక్షులు ఆత్రం గణపతి, వెడమ ముకుంద రావు, మావల మండల అధ్యక్షులు తోడసం ప్రకాష్,సంఘ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు లత, ఆదిలాబాద్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, జైనత్ మండలాధ్యక్షుడు రాకేష్,టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్, ఫేరోజ్ ,తదితరులు ఉన్నారు.

# హైదరాబాదు బయలుదేరిన నిర్మల్ గ్రామీణ అభివృద్ధి శాఖ బృందం.






అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ హైదరాబాదులో నిర్వహించే మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు వారి సిబ్బందితో కలిసి బయలు దేరారు. ఆ శాఖకు లభించిన అవార్డు అందుకోవడానికి శనివారం గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు సిబ్బందితో కూడిన బృందం నిర్మల్ నుంచి హైదరాబాదుకు బస్సులో బయలుదేరింది. నేడు జరగబోయే కార్యక్రమంలో 'షి ఇన్స్ పైర్' ఆరవ ఎడిషన్ అవార్డుల్లో భాగంగా హైబిజ్ అవార్డును అందుకోనున్నారు. హైదరాబాద్ వెళ్లిన వారిలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి, ఇతర అధికారు, ఎస్ హెచ్ జి మహిళలు, తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవన్ని పురస్కరించుకొని బ్యాంకు అఫ్ మహారాష్ట్ర ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్మికులు ఆత్మీయ సన్మానం మరియు చీరల పంపిణీ



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అంతర్జాతీయం మహిళా దినోత్సవన్ని పురస్కరించుకొని బ్యాంకు అఫ్ మహారాష్ట్ర ఎంప్లాయిస్ అసోసియేషన్ (AIBEA) ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రలోని బ్యాంకు అఫ్ మహారాష్ట్ర ఆవరణలో దాదాపు 100 మంది మహిళ పరిశుద్ధ కార్మికులు ఆత్మీయ సన్మానం మరియు చీరల పంపిణీ చేసినారు AIBEA జాతీయ ప్రధాన కాంతారావు మాట్లాడుతూ ఈరోజు మనం అందరం ఇంత బాగా ఉన్నాము అంటే దీనికి కారణం ఈమహిళా కార్మికులు మీ అందరిని ఈరోజు సన్మానిచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను... కె.కాంతారావు ప్రధాన కార్యదర్శి, కాడే స్వామి ఉపాధ్యక్షులు, బి.హరి కిషన్ ఉప ప్రధాన కార్యదర్శి, రవీంద్రనాథ్ యూత్ ప్రెసిడెంట్, హెచ్. గణేష్ SPL ĐeÖˆ, P.సూర్య చౌవాన్ SPL,G. శ్రీనివాస్ క్యాషియర్, బ్యాంకు సిబ్బంది

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..



ముధోల్ :అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన ముధోల్ ల్లోని శిశు మందీర్,రభింద్ర ఉన్నత పాఠశాల,అక్షర,తో పాటు ముధోల్ గ్రామపంచాయితీ,పోలీస్టేషన్, అలాగే మండలం లోని ఫ్యూచర్ కాన్సెప్ట్ స్కూల్, భాష్యం,శ్రీవిద్యా తోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు పోలీస్టేషన్ లో డబ్ల్యుపిసిలకు,ముధోల్ గ్రామపంచాయితి కార్యాలయంలో మహిళ పారిశుధ్యా కార్మికుల కు,ఎపిఓ శిరీషారెడ్డి కి ఆశావర్కర్లు కు ఎఎన్ఎమ్ లకు సన్మానించారు. . ఈ సందర్భంగా ఎంపిడిఓ శివకుమార్ మాట్లాడుతూ స్త్రీ సృష్టికి మూలమని,స్త్రీ లేకపోతే జననం లేదని అన్నారు..ప్రతి ఒక్కరు మహిళలను గౌరవించాలని, అది మన సంప్రదాయం అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. ప్రతి ఆడబిడ్డను తల్లిదండ్రులు విధిగా చదివించినప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మల్లేష్, ఎస్ఐ సంజీవ్, ఈఓ అన్వర్, కరెస్పాండెంట్ రాజేందర్ ప్రిన్సిపాల్ సాయినాథ్ ,ప్రవీణ్ కుమార్ ,మాధవ్ రావు,సుభాష్ ,సారథి రాజు,పంచాయతీ కార్యదర్శులు,ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి: డీపీఓ శ్రీనివాస్..



సారంగాపూర్ :అమృత్ తెలంగాణ: ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరిం చాలని డీపీఓ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని చించోలి(బి) గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా డ్వాక్రా మహిళల సంఘల సహకారంతో స్టీల్ బ్యాంక్ ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను నివారించారు .గ్రామాల్లో ఎచిన్న ఫ్యాంక్షన్ చేసుకున్న ప్లాటిన్ గ్లాసులు ,ప్లేట్స్ బ్యాగులు వంటివి వాడకుండా..గ్రామంలోని స్టీల్ బ్యాంక్ ను సద్వినియోగం చేసికొని ప్లాస్టిక్ ని నిషేధించాలని సూచించారు. ముందుగా గ్రామంలోని పంచాయతీ మహిళా కార్మికులను,అంగన్ వాడి టీచర్లను, మహిళా సంఘాల సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అజీజ్ ఖాన్ మహిళా సంఘా సభ్యులు గ్రామస్థులు రమేష్,శంకర్ అంగన్వాడీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు .

# ఉరి వేసుకొని ఒకరి మృతి



నర్సాపూర్ జి మార్చ్8 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని గొల్లమడ గ్రామ శివారులోని నీరటి బుద్దేశ్వర్ వ్యవసాయ భూమికి దగ్గర్లో గల అడవిలోని వేప చెట్టుకు గొల్లమడ గ్రామానికి చెందిన నీరటి గంగాధర్, 44 అప్పుల బాధ భరించలేక ఉరివేసుకొని చనిపోయినాడు అని తన భార్య నీరటి సవిత పోలీస్ స్టేషన్ నర్సాపూర్ జి యందు దరఖాస్తు ఇవ్వగా హెడ్ కానిస్టేబుల్ ఎండి జలాలుద్దీన్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

## మావల మండల్ లో నూతనంగా ఏర్పాటుచేసిన మండల విద్యావనరుల కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్‌రెడ్డి



ఎంఈఓ సరోజ కు మహిళా శుభాకాంక్షలు తెలియజేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మావల మండల్ లో నూతనంగా ఏర్పాటుచేసిన మండల విద్యావనరుల కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లి బోరంచు శ్రీకాంత్ రెడ్డి .లి కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాజలింగు, ఎంపిడివో శంకర్, సెక్టోరియల్ ఆఫీసర్ నారాయణ, ఎమ్మార్వో వేణు, ఎంఈఓ సరోజ, సిసివో రమేష్, సీఆర్పీ శంకర్, ఉపాధ్యాయులు పాల్గొనగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంఈఓ సరోజ శాలువాతో సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. శ్రీకాంత్ రెడ్డి వెంట ఆదిలాబాద్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్, ఫేరోజ్ తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆత్రం సుగుణక్కకు శుభాకాంక్షలు తెలియచేసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మహిళా దినోత్సవ సందర్భంగా సుగుణక్క సన్మానిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆత్రం సుగుణక్క మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు నలిమెల నవీన్ రెడ్డి, ఆదిలాబాద్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ సామ రూపెష్ రెడ్డి, టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్, ఫేరోజ్ తదితరులు ఉన్నారు.

# బెల్లయ్య నాయక్ కు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

- బాణావత్ గోవింద్ నాయక్ ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ నిర్మల్ చైర్మన్




బనవత్ గోవింద్ నాయక్ ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ చైర్మన్

అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ను ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలని కేంద్ర పార్టీ అధిష్టానానికి , గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి , మంత్రులకు జిల్లా ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో ఆదివాసి లంబాడీలు ఉన్న ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీని బలపరిచి గెలిపియడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినంక ఇప్పటివరకు లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. ఇంతకుముందు రాజ్యసభ ఎంపీలు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీల్లో లంబాడీలకు అవకాశం ఇవ్వలేదని అన్నారు. బెల్లయ్య నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ ను స్థాపించి గత 30 సంవత్సరాలుగా లంబాడాలను జాగృతి పరుస్తూ, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్నారని , ఆదివాసి కాంగ్రెస్ బాధ్యతలను నిర్వహిస్తూ నిరంతరం ఎస్టీ ఎస్సీ బీసీ మైనార్టీ లంబాడి జాతినీ రాజకీయ చైతన్యం కల్పిస్తూ, లంబాడి గిరిజన జాతులకు కాంగ్రెస్ విధివిధానాలను తెలుపుతూ ముందుకు వెళ్తున్నారుని అన్నారు.

## LRS లే అవుట్ క్రమబద్ధీకరణ పై సందేహాల నివృత్తి కోసం 8309959444 మొబైల్ ఫోన్ నెంబర్ కు కాల్ చేయండి: జిల్లా పాలనాధికారి రాజర్షి షా.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అనుమతి లేని లే అవుట్ క్రమబద్ధీకరణ (LRS) దరఖాస్తులను పరిష్కరించేందుకు జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు హెల్ప్ డెస్క్ (సహాయ కేంద్రాన్ని ) ఏర్పాటు చేసి దరఖాస్తుదారులకు సహాయం చేసే దిశగా LRS దరఖాస్తుల సందేహాల నివృత్తి కి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని శనివారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా తెలిపారు. ఈ సందర్భంగా LRS లే అవుట్ క్రమబద్ధీకరణ పై ఏమైన సందేహాలు ఉంటే కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్ ఎర్పాటు చేయడం జరిగిందని, మొబైల్ నెంబర్ : 8309959444 కృష్ణ చైతన్య, మున్సిపల్ కార్యాలయ వార్డ్ ఆఫీసర్ కు కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆన్నారు. ఈ నెల మార్చి 31 లోగా క్రమబద్ధీకరణ రుసుము చెల్లించే వారికి 25 శాతం రిబేట్ వర్తిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పాలనాధికారి తెలిపారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ గత నెలలో పాఠశాల విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన గణిత ఉపాధ్యాయుడు మనోహర్ రెడ్డి మరియు ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మోహన్ రావు లపై పోలీస్ స్టేషన్ నర్సాపూర్ యందు పోక్సో కేసు నమోదు అయినది అప్పటినుండి ఇద్దరు నేరస్తులు పరారీలో ఉన్నారు. ఇట్టి ఇద్దరూ నేరస్తులలో నుండి ఈరోజు నిర్మల్ ఏ ఎస్ పి రాజేష్ మీనా ఐపిఎస్ గణిత ఉపాధ్యాయుడు ఆలూరు మోహన్ రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనైనది. మరియు పరారీలో గల ఆంగ్ల ఉపాధ్యాయుడు మోహన్ రావు గురించి గాలింపు జరుగుచున్నది. Cr. No. 16/2025, U/sec 75 (1) (i) BNS, Sec 9 (f), (p) r/w 10, Sec 11 r/w 12 of POCSO Act and Sec 3(1)(w) SC/STs POA Act-1989 of PS Narsapur-G

# మహిళలు చదువుకుంటేనే దేశాభివృద్ధి సాధ్యం : మండలి చైర్మన్ మోషేన్ రాజు.

భీమవరం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలు .5 గురు మహిళలకు సత్కారం





భీమవరం అమృత్ తెలంగాణ: మార్చి 8 మహిళలు చదువుకుంటేనే దేశాభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు అన్నారు. భీమవరం అంకాల ఆర్ట్ అకాడమిలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు కోడే విజయమ్మ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల్లో మండలి చైర్మన్ మోషేన్ రాజు పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని, మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం బాగుంటుందని, కుటుంబాలు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్నారు. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అన్నారు. జిల్లా అధ్యక్షురాలు విజయమ్మ మాట్లాడుతూ మగవారితో సమానంగా మహిళలకు అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాలలో విజయం సాధిస్తారని అన్నారు. భారతదేశంలో మహిళలకు ఉన్న గౌరవం ప్రపంచంలో ఏ దేశంలో లేదన్నారు. అనంతరం 5 గురు మహిళలను సత్కరించారు. కార్య క్రమంలో కోడే యుగంధర్, కామన నాగేశ్వర రావు, గాదిరాజు రామరాజు, ఏఎస్ రాజు,చిగురుపాటి సందీప్, విప్పర్తి సత్యవేణి, చవ్వాకుల సత్యన్నారాయణ, బొమ్మిడి శాంతి, ఇంటి సత్యన్నారాయణ, డివిడి ప్రసాద్, పాలా రాంబాబు, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

# హార్ట్ పేషంట్ కు రూ లక్ష 20 వేలు సహకారం





భీమవరం అమృత్ తెలంగాణ: మార్చి 8ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవత్వముని,తోటి వారికి సహాయం చేయడంలోనే తృప్తి ఉంటుందని ప్రముఖ వైద్యులు డా పాలకోడేటి నిరుపమ అన్నారు. శనివారం భీమవరం పాల్కాన్ నెస్ట్ లో దేవతిలకుల మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు కాలపు సాయిలక్ష్మి ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించి హార్ట్ పేషంట్ బాధితులు కుకునూరి రామ్ ప్రసాద్ కుటుంబ సభ్యులకు రూ లక్ష 20 వేలు సహకారంఅందించారు. డా నిరుపమ మాట్లాడుతూ మహిళలు సమాజ సేవలో కూడా పాలుపంచుకోవడంగొప్పవిశేషమని,మహిళలు అన్ని రంగాల్లోనూ ముందు ఉంటున్నారు అనడానికి ఈ సహకారమే నిదర్శనమని అన్నారు. గత మూడేళ్లుగా దేవతిలకుల సమాఖ్య సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అద్వితీయమని అన్నారు. మహిళలకు ఆరోగ్య పరంగా ఎటువంటి సమస్యలు వచ్చిన వైద్యులను సంప్రదించాలనిఅన్నారు. సాయిలక్ష్మి మాట్లాడుతూ సాటిమనిషి ఆపదను అర్థం చేసుకుని సహకారం అందించిన సమాఖ్యసభ్యులు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర భీమవరం మహిళ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# హెచ్.ఐ.వి. బాధిత కుటుంబాల పిల్లలకు పౌష్టికాహారం అందజేత.





భీమవరం అమృత్ తెలంగాణ: మార్చి 8. మానవత సంస్థ భీమవరం శాఖ ఆధ్వర్యంలో ప్రతినెల ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్.ఐ.వి. బాధిత కుటుంబాల పిల్లలకు రెండో శనివారం నాడు పౌష్టికాహారం అందించే కార్యక్రమం నిర్వహించారు. పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు విచ్చేసి మాట్లాడుతూ మానవతా సంస్థ నిర్వహిస్తున్న సేవలను కొనియాడుతూ హెచ్.ఐ.వి. బాదిత కుటుంబాల పిల్లలకు ప్రభుత్వం అందించే మందులతో పాటు దాతలు, స్వచ్ఛంద సంస్థలు అందించే పౌష్టికాహారం ఎంతో మేలు చేస్తుందని, మంచి కార్యక్రమం చేపట్టిన మానవతా సంస్థ సేవలను కొనియాడుతూ అభినందించారు.సంస్థ అధ్యక్షులు పెన్మెత్స రామ్మోహన వర్మ (పూనా రాము) మాట్లాడుతూ ఈనెల సంస్థ సౌజన్యంతో 30 మందికి పౌష్టికాహారం అందించగా,సభ్యులు కొత్తపల్లి కోదండ రామకృష్ణంరాజు గారి సౌజన్యంతో ,భోజనం ప్యాకెట్లు 30 మంది పిల్లలకు అందించామని తెలిపారు.సంస్థ ఎగ్జిక్యూటివ్ అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ పౌష్టికాహారంగా వంటనూనె, డ్రై ఫ్రూట్స్, పప్పు దినుసులు, మీల్ మేకర్ వంటి పది రకాలసరుకులుపంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటర్ వైద్యులు.రాంబాబు, సంస్థ కో .చైర్మన్ కారుమూరి నరసింహమూర్తి (బాబు), డైరెక్టర్ చేకూరి ఝాన్సీ, ఎగ్జిక్యూటివ్ కె.ఎస్.ఎన్ రాజు,సభ్యులు.చాన్ భాషా, ఇందుకూరి శివాజీ వర్మ, ఎలమర్తి శ్రీనివాసచారి, రాజి, కముజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బీసీ, ఈడబ్ల్యూఎస్ ,కాపు మహిళలకు బేసిక్ టైలరింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం.

## ఆసక్తి గల మహిళలు ఎంపీడీవో కార్యాలయంలో పేర్లు అందజేయాలన్నారు



మాచవరం అమృత్ తెలంగాణ: మార్చి 8. బీసీ కార్పొరేషన్ ఈడీ గుంటూరు వారి ఆదేశాల మేరకు మాచవరం మండలంలోని బీసీ ఈడబ్ల్యూఎస్ మరియు కాపు మహిళలకు బేసిక్ టైలరింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తామని ఎంపీడీవో వెంగళరావు తెలిపారు మొత్తం జిల్లాలో 46044 మందికి ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తారని ఎందుకు గాను బీసీ ఓడబ్ల్యూఎస్ కాపు మహిళలకు వారి వయసు 18 నుండి 50 సంవత్సరాలు మధ్యలో ఉండాలని మరియు బిసి కార్పొరేషన్ లోని ఏ ఆర్థికపరమైన అర్హత అనగా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలన్నారు ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ మూడు రకాలుగా ఉంటుందని 45 రోజులు ఎనిమిది గంటలు 60 రోజులకు 6:00 90 రోజులకు నాలుగు గంటలు చొప్పున ఆప్షన్ ఉంటుందని దీని ప్రకారం దేనికైనా ఆప్షన్ చేసుకోవచ్చు అని ఇలా చేసుకునేందుకు ఆన్లైన్లో శనివారం నుండి ఓబి ఎంఎంఎస్ వెబ్సైట్ ద్వారా అయినా మహిళలు ఎవరైతే ఉన్నారో ఈ ప్రోగ్రాంకు తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలన్నారు ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం స్కిల్ ట్రైనింగ్ ఫార్మర్ వారు నిర్వహిస్తున్నారు వారికి అవసరమైనటువంటి ట్రైనింగ్ సెంటర్ ను మార్చువారం మండల కేంద్రంలో కేటాయించడం అందుకు అవసరమైన మౌలిక వసతులను వారే ఏర్పాటు చేస్తారన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మీ గ్రామాల్లో అర్హులైన వారందరూ మండల పరిషత్ కార్యాలయం అభివృద్ధి అధికారి ఎంపీడీవో వెంగళరావుకు సమాచారం తెలియజేయాలన్నారు

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

గోకవరం (తూర్పు గోదావరి) :అమృత్ తెలంగాణ: మార్చ్ 8. మండల కేంద్రమైన గోకవరం మేజర్ పంచాయతీ నందు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగానే మహిళా దినోత్సవం పురస్కరించుకొని గోకవరం పంచాయతీ ఉత్తమ పంచాయతీగా ఎన్నికైన సందర్భంగా సర్పంచ్ కొమరం శ్రావణి, కార్యదర్శి బి శిరీషలను స్థానిక జడ్పిటిసి దాసరి శ్రీరంగ, ఎంపీపీ సుంకర శ్రీవల్లి, మహిళా ఎంపీటీసీలు, సర్పంచులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే జడ్పీటీసీ దాసరి శ్రీరంగ, ఎంపీపీ సంకర శ్రీవల్లి, మహిళా ఎంపీటీసీలను, సర్పంచులను పూలమాలలు సాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గ్రేగోరియన్ క్యాలెండర్ ప్రకారం మార్చి 8వ తేదీన ఫిబ్రవరి 19 17 లో రష్యాలో జరిగిన చారిత్రాత్మక మహిళా సమ్మె జ్ఞాపకార్థం ఐక్యరాజ్యసమితి 1975లో మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా ప్రకటించిందన్నారు.

# మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్యం కావాలి

## ఎ.పి.జి.ఇ.ఏ మహిళావిభాగం వెలుపు.





రాజమహేంద్రవరం:జిల్లా అమృత్ తెలంగాణ: ప్రతినిధి మార్చ్ 8. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహిళా విభాగం ఆర్ట్స్ కాలేజి సెమినార్ హాలులో అంత్జాతీయ మహిళా దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలను సంఘ అధ్యక్షుడు పి. గిరిప్రసాద్ వర్మ ప్రారంభించారు. కార్యక్రమాలు ప్రారంభంలో ఎ.పి.జి.ఇ. ఏ ఉద్యోగులకు చేస్తున్న సేవలను సంఘ నగర ఉపాధ్యక్షులు అంజలి శ్రీ వివరించారు. ఎ.పి.జి.ఇ.ఏ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మహిళా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నదన్నారు. మహిళావిభాగం నాయకులు సి. హెచ్. వి. లక్ష్మి మాట్లాడుతూ గతంలోఎప్పుడూ చూడని విధంగా రాజమహేంద్రవరం నగరంలో వందలాది మంది ప్రభుత్వ మహిళా ఉద్యోగులు గురువారం తమ సంఘం ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ఈ క్రీడల ద్వారా మహిళలు క్రమశిక్షణ, కార్యదీక్ష ఇనుమడించాయని కొనియాడారు. కొవ్వూరు ఎ.పి.జి.ఇ.ఏ కార్యదర్శి అమరావతి మాట్లాడుతూ ఎన్ని సంవత్సరాలు ఉద్యోగం చేస్తున్నా అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా ఉద్యోగుల వేధింపులకు గురి అవుతూనే ఉన్నారని, మహిళలకు అండగా ఎ.పి.జి.ఇ. ఏ పోరాడుతుందన్నారు. మహిళా విభాగం నాయకులు అనిత మాట్లాడుతూ కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కనీసం టాయిలెట్స్ కూడా లేవని అన్నారు. మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ విభాగం కృషిచేస్తున్నదన్నారు. మహిళావిభాగం నాయకులు ఎం. ఇందిర మాట్లాడుతూ తమ ఎ.పి.జి.ఇ. ఏ మహిళా విభాగం ఎప్పటికప్పుడు మహిళలను ప్రత్యక్షంగా కలుస్తు వారికి వెన్నుదన్నుగానిలుస్తుందని,ఎక్కడఏఇబ్బంది కలిగినా తాము స్పందిస్తున్నామన్నారు. జిల్లా అధ్యక్షుడు పి. గిరిప్రసాద్ వర్మ మాట్లాడుతూ జిల్లాఓ తమ సంఘం డిశంబర్ 14న తీసుకున్న నిర్ణయాలలో భాగంగా సంఘం నిరంతరం కార్యక్రమాలు చేస్తున్నదని, మహిళా విభాగాన్ని కూడా బలమైన వేదికగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఎ.పి.జి.ఇ.ఏ రాజమహేంద్రవరం నగర అధ్యక్షులు జి.బి. విజయ కుమార్ మాట్లాడుతూఅన్ని విషయాలలోరాష్ట్రంలోని గుర్తింపు పొందే విధంగా పనిచేస్తున్నదన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అర్ట్స కాలేజి సూపరింటెండెంట్ డాక్టర్, చింతా శ్రీదేవి క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు. ఎ.పి.జి.ఇ. ఏమహిళా విభాగం మహిళా ఉద్యోగులకు చేస్తున్న సేవలను ప్రసంశించారు. ఎ.పి.జి.ఇ.ఏ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్. శ్రీ వల్లి గారు మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేస్తున్నదన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడు కె. వెంకటేశ్వరరావు, ఎ. శ్రీనివాసరావు, రాజమండ్రి నగర కార్యదర్శి బి. నాగేశ్వరరావు, పట్టణ నాయకులు ఆది విష్ణుబాబు, ఎం.డి. రెహమాన్, నగర కోశాధికారి బి.ఎస్.వి. భద్ర, నిడదవోలు శాఖ కార్యదర్శి పిల్లి ప్రసాద్, రాజమహేంద్రవరం రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్.వి.ఎస్. రాజు, మురళి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సత్యరమేష్ సంస్కృతిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.జిల్లా సంయుక్త కార్యదర్శి దినేష్ ఆహ్వాన కమిటీ బాధ్యతలు నిర్వహించారు. వేడుకల ఏర్పాట్లు జిల్లా కార్యదర్శి సి.హెచ్.ఎస్. విల్సన్ పాల్ సమన్వయం చేశారు.

# రిపోర్టర్ గొలకోటి శివప్రసాద్ మృతికి సంతాపం తెలిపిన సిపిఐ (ఎం ఎంల్ ) పల్లి వెలుగు పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల

సీతానగరం రాజమహేంద్రవరం:జిల్లా అమృత్ తెలంగాణ: మార్చ్ 8. రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం ప్రభాతవార్త పేపర్ విలేకరి గొలకోటి శివప్రసాద్ మృతి చెందడం ఎంతో బాధాకరమని, మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభాతవార్త పేపర్ రిపోర్టర్ గా పనిచేస్తూ ఉన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన గొలకోటి శివప్రసాద్ సీతానగరం మండల కేంద్రాలలో అందరికి పరిచయం ఉన్న వ్యక్తి మంచికి మారుపేరుగా నిలిచి గొలకోటి శివప్రసాద్ మండల కేంద్రంలో అనురాగం, ఆప్యాయత, ప్రేమానురాగాలతో ఏ క్షణంలోనైనా నేనున్నానంటూ ముందుండి సమస్యను వెలుగు తీసిన మిత్రుడు ప్రభాతవార్త పేపర్ విలేకరి గొలకోటి శివప్రసాద్ మరణ వార్తను చాలా బాధాకరం అని, రిపోర్టర్ గా ప్రజల సమస్యలపై చాలా విలువైన సమాచారం రాసేవారని అలాంటి వ్యక్తి దుర్మణం చెందడం ఎంతో బాధాకరమని, గొలకోటి శివప్రసాద్ ఆత్మ శాంతించాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మన ధైర్యాన్ని ప్రసాదించాలని గొలకోటి శివప్రసాద్ మృతి పట్ల



సిపిఐ (ఎం ఎంల్) పల్లి వెలుగు పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు సంతాపం తెలియజేశారు.

# పవన్ కళ్యాణ్ కొమరగిరి ప్రభుత్వ లేఅవుట్ భూమిని కాపాడండిలి

కాకినాడ జిల్లా: అమృత్ తెలంగాణ: మార్చ్ 8. కాకినాడ యు కొత్తపల్లి మండలం కొమరగిరి లే అవుట్ 2 లో అప్పటి ప్రభుత్వం పేదల ఇళ్ల స్థలాల కోసం 71 ఎకరాలు సాగు భూములు కొని 31 ఎకరాలు లేవుట్ చేసిందని అంతలో ఎన్నికలు కోడ్ రావడంతో ఇప్పుడు ఆ ప్రభుత్వం భూమిని కొంతమంది సాగు చేసుకుంటున్నారని మిగతా 31 ఎకరాలు ప్రభుత్వ భూమి ని కొంతమంది కబ్జా చేస్తున్నారని దీనిని కాపాడాలని రాష్ట్ర డిప్యూటీ ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గారిని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ విజ్ఞప్తి చేసారు ఆ భూమి పేదలకు చెందాలని లేకుంటే సీపీఐ ఆధ్వర్యంలో పంచుతామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు శనివారము మధ్యాహ్నం సీపీఐ జిల్లా స్థాయి బృందం కొమరగిరి లేఅవుట్ స్థలాన్ని పరిశీలించడం జరిగింది అనంతరం భూ కబ్జాదారులు సాగు చేస్తున్న భూమిని సిపిఐ ప్రభుత్వం బృందం పరిశీలించింది అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డేగ ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆనాడు గత ప్రభుత్వం పేదవారికి ఇళ్ల స్థలాలు కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఇళ్ల స్థలాలు కోసము రైతులు వద్ద నుండి భూమిని కొందని ఆయన అన్నారు రెండు నెలల్లో ఎన్నికల కోడ్ వచ్చిన నేపథ్యంలో ఇళ్లస్థలాలు ప్రక్రియ ఆగిపోయిందని మధు తెలిపారు ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొంతమంది భూ కబ్జా దారులు 41 ఎకరాలు సాగు చేస్తున్నారని ఆయన



తెలిపారు ప్రభుత్వం భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ఆయన అన్నారు దీనిపై రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ గారు జిల్లా కలెక్టర్ గారు స్పందించి పేదల ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని ఆయన కోరారు లేకుంటే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ నాయకత్వంలో భూ పోరాటం చేస్తామని ఆయన తెలిపారు యు కొత్తపల్లి మండలం లో చాలామందికి ఇళ్ల స్థలాలు లేవని మధు అన్నారు త్వరలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ నాయకత్వంలో అందోళన చేస్తామని ఆయన తెలిపారు కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, పిఠాపురం నియోజకవర్గం కార్యదర్శి శాఖ రామకృష్ణ గోవింద్, రైతు సంఘం నాయకుడు వాసం శెట్టి వీరబాబు, కె సూరిబాబు జన్నీ పద్మిని నాగమణి జే అప్పన్న శేషారావు శ్రీని గుత్తుల శ్రీను చిట్టికాసులు శాంతి సత్యవతి తదితరులు పాల్గొన్నారు

# సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు

తాళ్లరేవు :అమృత్ తెలంగాణ: మార్చ్ 8. రబీ సాగుకు అవసరమైన సాగునీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డెక్కారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో పి.మల్లవరం పంచాయతీ పరిధిలోని గ్రాంటు, మూలపొలం, పత్తిగొంది, రాంజీనగర్ ప్రాంతాలకు చెందిన రైతులు ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు. అధికారులు ఎవరూ కార్యాలయంలో లేకపోవడం 216వ నెంబరు జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. సాగునీరు అందించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. ఆందోళన విరమించాలని ఆదేశించారు. దీంతో రైతులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ఇరిగేషన్ అధికారులను రప్పిస్తానని ఎస్ఐ హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కాకినాడ జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మాట్లాడారు.ప్రతి ఎకరాకు రూ.25 వేలనుంచి రూ.30 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టారన్నారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశకు చేరుకుందన్నారు. ఈ సమయంలో సాగునీటిని సరఫరా చేయకపోవడంతో పంటను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. సాగునీరు అందిస్తామని అధికారుల హామీతోనే రైతులు పంటలు వేశారని, ఈ సమయంలో అధికారులు పట్టనట్టు వ్యవహరించడం సరికాదన్నారు. ఒఎన్జిసి, రిలయన్స్ వంటి పరిశ్రమలకు సాగునీరు తరలిస్తూ రైతాంగానికి అధికారులు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు.వెంటనే సాగునీరు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు కాకరపల్లి వెంకటేశ్వరరాజు, దంగేటి రామకృష్ణ, గంజా శ్రీనివాసరావు, మేడిశెట్టి శ్రీనివాసరావు, పితాని సత్యనారాయణ, వాసంశెట్టి రామకృష్ణ, పాలెపు ఈశ్వరరావు, వైదాడి ధర్మారావు, దంతులూరి వెంకటసుబ్బరాజు,

# ఒకే ఏడాది ఇన్ని ఎలా సాధ్యం అమ్మడు..!



మెయిన్ లీడ్ హీరోయిన్‌గా చేయాలనే ఆసక్తి ఈమె కనబర్చడం లేదు. వచ్చిన ప్రతి అవకాశంను సద్వినియోగం చేసుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తుంది. సుధీర్ బాబు హీరోగా పదేళ్ల క్రితం వచ్చిన 'భలే మంచి రోజు' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వామికా గబ్బీ తెలుగు ప్రేక్షకులకు పెద్దగా గుర్తుండి ఉండదు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు రెండు దశాబ్దాలు కావస్తుంది. కెరీర్ ఆరంభంలో జూనియర్ ఆర్టిస్టుగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినిమాలు చేసిన వామికా గబ్బీ ప్రస్తుతం బాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా వరుస సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. హీరోయిన్‌గా వామికా గబ్బీ ఇటీవలే బేబీ జాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించినప్పటికీ మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. మెయిన్ లీడ్ హీరోయిన్‌గా చేయాలనే ఆసక్తి ఈమె కనబర్చడం లేదు. వచ్చిన ప్రతి అవకాశంను సద్వినియోగం చేసుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తుంది. అందుకే ఈ అమ్మడికి వరుస ఆఫర్లు వస్తున్నాయి. గత ఏడాది ఈమె నటించిన సినిమాలు బేబీ జాన్ తప్ప మరేది విడుదల కాలేదు. అందుకే ఈమధ్య కాలంలో వచ్చిన ప్రతి ఆఫర్‌కి ఓకే చెప్పింది. దాంతో ఈమె చేతిలో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పది సినిమాలు ఉన్నాయి. మరికొన్ని చర్చల దశలో ఉన్నాయని తెలుస్తోంది. త్వరలోనే ఈ అమ్మడు నటించిన సినిమాలు బ్యాక్ టు బ్యాక్ రాబోతున్నాయి. %గూశ్రీంశీ =ఘు౫% - 4.5 లక్షల గౌను 82 వేలకే అంటే ఎగబడితే ఇలా! తెలుగులో భలే మంచి రోజు సినిమా తర్వాత ఇప్పటి వరకు నటించలేదు. ప్రస్తుతం అడవి శేష్‌తో కలిసి గూఢచారి 2 సినిమాలో నటిస్తుంది. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ పూర్తి కానుంది. సమ్మర్ చివరి వరకు లేదా ఆగస్టులో సినిమాను విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారు. వామికా గబ్బీ తెలుగు సినిమాతో పాటు తమిళ్, పంజాబీ, హిందీ సినిమాల్లోనూ నటిస్తోంది. ఒకే సారి ఇన్ని భాషల్లో నటిస్తున్న హీరోయిన్ ఈమె అంటూ నెటిజన్లు అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం చేస్తున్న సినిమాల్లో సగం సక్సెస్ అయినా పదేళ్ల పాటు ఈ అమ్మడి సినీ జర్నీ జెట్ స్పీడ్‌తో సాగుతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయం

# ప్రభాస్ ఫౌజీలో హాలీవుడ్ యాక్టర్

రెండో ప్రపంచ యుద్ధ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నట్టు ఇప్పటికే వార్తలొచ్చాయి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా ఫౌజీ. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే అందరికీ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. రెండో ప్రపంచ యుద్ధ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నట్టు ఇప్పటికే వార్తలొచ్చాయి. ఇమాన్వీ ఇస్మాయెల్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమా గురించి ప్రస్తుతం నెట్టింట ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తోంది. ఫౌజీలో రజాకార్ల నేపథ్యంలో సాగే ఓ భారీ ఎపిసోడ్ ఉంటుందట. ఈ సీక్వెన్స్ సినిమాలోనే హైలైట్ గా నిలవనుందని అంటున్నారు. ఈ విషయం బయటికొచ్చిన దగ్గర నుంచి అందరికీ ఫౌజీపై ఇంట్రెస్ట్ పెరుగుతుంది.



ఫౌజీలో రజాకార్ల ఎపిసోడ్ లో ఎమోషన్స్ కు, యాక్షన్ కు పెద్ద పీట వేయబోతున్నారని దానికి సంబంధించిన సీన్స్ ను మార్చిలో షూట్ చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ ఎపిసోడ్ లో ఓ కీలక పాత్ర ఉందట. ఆ కీలక పాత్ర కోసం ఓ హాలీవుడ్ యాక్టర్ ను రంగంలోకి దింపుతున్నాడట డైరెక్టర్ హను. సదరు నటుడు ఆ పాత్ర కోసం దాదాపు ఆరు నెలలుగా మేకోవర్ అవుతున్నాడని తెలుస్తోంది. అయితే ఆ హాలీవుడ్ యాక్టర్ ఎవరనేది చిత్ర బృందం త్వరలోనే అనౌన్స్‌చేయనుందట. మొత్తానికి ఫౌజీ కోసం హను ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు, ఫౌజీలో పవర్‌ఫుల్ ఫ్లాష్ బ్యాక్ ఉందని, మునుపెన్నడూ చూడని యాంగిల్ లో ప్రభాస్ ఈ ఫ్లాష్ బ్యాక్ లో కనిపించనున్నాడని తెలుస్తోంది. ఈ ఫ్లాష్ బ్యాక్ లో మరో హీరోయిన్ కూడా నటించనుందని వార్తలొస్తున్నాయి. మరి అందులో నిజమెంతన్నది తెలియదు. ఏదేమైనా ఫౌజీ సినిమా ఏదొక అప్డేట్ తో నిరంతరం వార్తల్లో నిలుస్తూనే ఉంది.

# నా కెరీర్ లాంటి కేస్ స్టడీ ఇంకొకటి లేదు.

అప్పటి నుంచి తన సినిమాలతో అలరిస్తున్నారు. ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్.. తనకంటూ స్పెషల్ మార్క్ క్రియేట్ చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్థానం మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన టాలెంటెడ్ హీరో.. స్నేహగీతం చిత్రంతో హీరోగా మారారు. ఆ తర్వాత రొటీన్ లవ్ స్టోరీ సినిమాతో సోలో కథానాయకుడిగా తన కెరీర్ స్టార్ట్ చేశారు. అప్పటి నుంచి తన సినిమాలతో అలరిస్తున్నారు. ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. "నేను ఇండస్ట్రీలోకి వచ్చి 15 ఏళ్లు అవుతుంది.. బ్యూటిఫుల్ జర్నీ నేను ఎంబీఏ చదువుకున్నా.. నాకు కేస్ స్టడీస్ అంటే ఇష్టం.. ఒక కంపెనీ ఎలా ఉండేది.. ఎలా పడిపోయింది.. ఎలా లేచింది.. ముందుకు ఎలా వెళ్లగలదు.. ఏం చేయొచ్చు.. అనే అంశాలను నేను చదువుతా.. నా కెరీర్ అంతా యూనిక్" అని సందీప్ కిషన్ చెప్పుకొచ్చారు. "నా కెరీర్ లాంటి కేస్ స్టడీ ఇంకొకటి లేదు.. ఎన్నో మంచి విషయాలు నేర్చుకున్నా.. నేను చాలా మారాను.. ఇప్పుడు ఈరోజు ఒక గ్రేట్ డే.. బాధ్యత గల వ్యక్తిగా మారాను.. కొన్నేళ్ల క్రితం వ్యక్తికి ఇప్పుడికి చాలా డిఫరెన్స్ ఉంది.. 2010 ప్రస్థానం నుంచి 2014 వరకు బాగా సాగింది.. ఆ తర్వాత కాస్త బ్యాడ్ డేస్ వచ్చాయి" అని



తెలిపారు. "కెరీర్ లో ఇంకొంచెం బాగా చేస్తే బాగుంటుందని అనిపిస్తుంటుంది. అది కెరీర్ లో ఆ మాత్రం ఉండాలి.. చాలా మంది పోరాడుతున్నామని చెప్తారు. కానీ నేను అలా కాదు.. 15 ఏళ్ల నేను ఎప్పుడూ టాప్ డైరెక్టర్‌తో పని చేయలేదు, బ్లాక్ బస్టర్ ట్రెండ్ ను అనుసరించలేదు. టాప్ బ్యానర్ తో ఎప్పుడూ అనుబంధం కలిగి లేను " అని చెప్పారు. "అనిల్ గారు రెస్పెక్ట్ ఇచ్చారు.. స్పేస్ కన్నా గౌరవం ఇస్తున్నారు.. అది నాకు ఇష్టం.. అందుకే మళ్లీ ఆయనతో పని చేస్తున్నాను అని చెప్పారు. ఆ తర్వాత సినిమా ప్రమోషన్స్ కోసం మాట్లాడారు సందీప్. సినిమా ఫంక్షన్స్ కు సెలెబ్రెటీలు తీసుకురావడం కష్టమని హోస్ట్ అనగా.. అది ప్రతి రోజు కష్టమని తెలిపారు




# సీకే దేవత దెబ్బకు నగరంలో కర్ఫ్యూ



లోదుస్తుల కంపెనీ లాభాల్ని స్కైలోకి చేర్చిన దిశా పటానీ, తాజాగా మరోసారి సీకే బ్రాండ్ లోదుస్తుల్లో విజృంభించింది. ప్రఖ్యాత కెల్విన్ క్లెయిన్ బ్రాండ్ అంబాసిడర్ గా దిశా పటానీ యూత్ గుండెల్లో నిదురిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా టీనేజీ, కాలేజీ బోయ్స్ నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకూ ఏజ్ తో సంబంధం లేకుండా అందరికీ కంటికి కునుకుపట్టనివ్వని ట్రీటివ్వడమెలానో దిశాకు బాగా తెలుసు. అందుకే సీకే కంపెనీ ఈ భామను ఎప్పటికీ విడిచిపెట్టడం లేదు. 2020 కరోనా క్రైసిస్ కి ముందు నుంచే సీకే బ్రాండ్ కి దిశా పటానీ ప్రచారం చేస్తోంది. నాలుగేళ్లుగా ఈ బ్రాండ్ ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన ఘనత నిరభ్యంతరంగా దిశాకే చెందుతుంది. లోదుస్తుల కంపెనీ లాభాల్ని స్కైలోకి చేర్చిన దిశా పటానీ, తాజాగా మరోసారి సీకే బ్రాండ్ లోదుస్తుల్లో విజృంభించింది. రకరకాల ఇన్నర్ దుస్తుల్లో దిశా పటానీ ఫోజులు ఇప్పుడు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. "మీ రోజువారీ భ్రమణం ఇలా మొదలవ్వాలి! అంటూ దిశా పటానీతో సీకే బ్రాండ్ ప్రచారం చేయిస్తోంది. కాల్విన్ క్లైన్ లోదుస్తులతో దిశా సీజన్‌ను ప్రారంభిస్తుంది. ఐకానిక్ కంఫర్ట్ లుక్ ఇదిగో అంటూ యూత్ ని టీజ్ చేసింది ఇన్‌స్టాలో దిశా పటానీ సీకే లోదుస్తుల్లో ఒంపుసొంపులు ప్రదర్శించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేసింది. ఇవన్నీ అంతర్జాలంలో క్షణాల్లో వైరల్ అయ్యాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com